## మొక్కజొన్న స్టాక్ పాయింట్లను తనిఖీ చేసిన డీఎం



**కారేపల్లి, మే 19, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలోని మొక్కజొన్న స్టాక్ పాయింట్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ శాఖ డీఎం జే.నరేందర్ మంగళవారం తనిఖీ చేశారు. అప్పాయిగూడెం గోదాం, జిన్నింగ్ మిల్ స్టాక్ పాయింట్లను డీఎం పరిశీలించారు. సోమవారం రాత్రి కారేపల్లిలో రైతులు అందోళనకు దిగటంతో విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ రైతు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. మండల రైతుల మొక్కజొన్నను స్థానికంగానే దిగుమతి చేయటానికి అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. కలెక్టర్ ఆదేశాలతో మార్కెటింగ్ డీఎం గోదాంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, సొసైటీ మెంబర్ అడ్డగోడ ఐలయ్య, మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఉన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 20 | మే | 2026 ◆ పేజీలు : 4




# గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలి

- అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్ల పనులు నాణ్యతతో పూర్తి చేయాలి
- మోడల్ సోలార్ విలేజ్‌లలో రెండు నెలల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు పూర్తి చేయాలి
- సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి
- గిరిజన ప్రాంతాలు, మిగిలిన హాబిటేషన్లకు వంద శాతం విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలి
- విద్యుత్ శాఖ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ పనుల పురోగతిపై టీజీఎన్‌పీడీసీఎల్, టీజీ రెడ్‌కో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటు లోకి రావాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. మిగిలిన అన్ని హాబిటేషన్లు, గృహాలకు వంద శాతం విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ప్రత్యక్షంగా సందర్శించి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 52 అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని అత్యంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ లైన్ల పనులను అత్యుత్తమ నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వంద మీటర్లను ఒక బ్లాక్‌గా గుర్తిస్తూ భవిష్యత్తులో నిర్వహణ, మరమ్మత్తులు అవసరమైన సమయంలో ఖచ్చితమైన ప్రాంతాన్ని సులభంగా గుర్తించే విధంగా

మిగతా 2 లో...

## ప్రతీ దరఖాస్తు ను క్షేత్ర స్థాయి లో నివేదిక విచారణ పూర్తి చేయాలి

- ప్రజా దర్బార్ లో దరఖాస్తుల సమీక్షలో కలెక్టర్ దివాకర్




**నేలకొండపల్లి, మే 19 ప్రజా జ్యోతి:** ప్రజా దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నివేదిక విచారణను వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ప్రజా దర్బార్ దరఖాస్తు లు ఏ స్థాయిలో ఉన్నాయి...ఏ విధంగా పూర్తి చేస్తున్నారు. అనే విషయాల పై కలెక్టర్ తెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తుల పరిశీలనకు తీసుకుంటున్న చర్యలు ఏమిటీ అని తెలుసుకున్నారు. పరిష్కారం కు తీసుకోవాలిన

మిగతా 2 లో...

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి.. ఎమ్మెల్యే రామదాస్ నాయక్

- 9వేలు డీడీలు తీసిన రైతులకే తైవాన్ పంపులు పంపిణీ



**వైరా మే 19 ప్రజా జ్యోతి** వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో 41 మంది రైతులకు పొలాలకు పురుగు మందు కొట్టే తైవాన్ పంపులను అందించారు. మంగళవారం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఎంపికైన రైతులకు తైవాన్ పంపులు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని అన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం

మిగతా 2 లో...

## ప్రతీ దరఖాస్తు ను క్షేత్ర స్థాయి లో నివేదిక విచారణ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పలు జాగ్రత్తలను వివరించారు. తగిన సూచనలు, సలహాలు అందించారు. మూడు క్లస్టర్స్ లో వచ్చిన ప్రజా దర్బార్ లో వచ్చిన 686 దరఖాస్తుల ను దరఖాస్తుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రజా దర్బార్ దరఖాస్తులన్నింటినీ క్షేత్ర స్థాయిలో పరిలలించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు కూడ రిజెక్ట్ చేయకుండా అన్ని దరఖాస్తు లను పరిష్కరించాలని ఆదేశించారు. వారం రోజులలో దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన "పలు సమస్య పై వినతి ప్రతాలను అందించారు. వాటిని పరిష్కరించాలని తహా శిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ .ఐ .లు ఆలస్యం మధుసూదన్ రావు, ఆల్లం రవికుమార్ లు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి.. ఎమ్మెల్యే రామదాస్ నాయక్

(మొదటి పేజీ తరువాయి...)

ప్రవేశపెట్టిందని చెప్పారు. వైరా ప్రాజెక్టులో నీళ్ల కొరత లేకుండా సాగర జలాలను తీసుకొొచ్చి, నిత్యం 15 అడుగులకు తగ్గకుండా నీటి స్టోరేజ్ని చేస్తున్నామని అన్నారు. సాగునీటి కోసం రైతులు ఇబ్బంది పడకుండా రెండు పంటలకు సరిపడా నీటి సరఫరా జరుగుతుందని, నాణ్యమైన కరెంటును అందిస్తున్నామని చెప్పారు. రైతులందరూ కాంగ్రెస్ వెంట ఉండాలని కోరారు. అనంతరం రైతులను ఒక్కొక్కరిగా పిలిచి పంపులు అందించారు. తైవాన్ పంపులు మంజూరైన ఒక్కొక్క రైతు నుండి 8 వేల 9 వందలు డిడి రూపంలో ప్రభుత్వం వసూలు చేసినట్టు రైతులు చెప్పటం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సీలం వెంకటనర్సిరెడ్డి. ఏఎంసి చైర్మన్ బోళ్ళ గంగారావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, ఎంపీడీవో, ఏడితోపాటు, వైరా ఏవో మంజూకాన్ వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.<

## పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి లో సమ్మర్ క్యాంపు ను సందర్శించిన డాక్టర్ సుష్మ




**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును ఈరోజు మడుపల్లి ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుష్మ , హెల్త్ సూపర్వైజర్ లంక కొండయ్య సందర్శించారు.. విద్యార్థులను ఉద్దేశించి పలు ఆరోగ్య సూచనలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ముఖ్యంగా జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా మంచినీరు తరచుగా త్రాగాలన్నారు. కూల్ డ్రింక్స్, ఇతర రసాయనిక కృత్రిమ పానీయాలను తీసుకోకుండా ఉండాలని,చెరువులు, ఏర్ల దగ్గరకు ఈతకు వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు. అలాగే ఈ సమ్మర్ క్యాంపులో నేర్పే రైటింగ్ స్కిల్స్, డాన్స్ స్కిల్స్ చక్కగా నేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. లంక కొండయ్య మాట్లాడుతూ ఎండా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను చక్కటి పాట ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, బాజోజు జ్ఞానేశ్వరాచారి , పైడిపల్లి కిషోర్ , డి సుగుణ రావు, కె నాగరాజు ,కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ తాళ్ళూరి మాధురి, తాళ్లూరి సీత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

వ్యవస్థ రూపొందించాలని సూచించారు.జిల్లాలో విద్యుత్ స్తంభాలపై కేబుల్, నెట్ లైన్లు ఉండటం వల్ల అంతరాయాలు కలగకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. మధిర పట్టణంలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా కేబుల్, ఇంటర్నెట్ సేవల సంస్థలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు. విద్యుత్ లైన్లతో పాటు కేబుల్, నెట్ లైన్లను కూడా భూగర్భంలో ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.భవిష్యత్తులో మున్సిపల్, త్రాగునీటి, తదితర శాఖల పనుల సమయంలో భూగర్భ విద్యుత్ లైన్లు దెబ్బతినకుండా స్పష్టమైన సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రత్యేక అండర్‌గ్రౌండ్ కంపార్ట్‌మెంట్ కేటాయింపు సాధ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాలకు సరిపడేలా సబ్‌స్టేషన్ మౌళిక వసతులను నవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్‌స్టేషన్ నిర్మాణాలకు సంబంధించిన భూసమస్యలను అత్యంత త్వరగా పరిష్కరించాలని, ప్రతి సబ్‌స్టేషన్ పనిని వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.సాంకేతికంగా అనుకూలమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని, అవసరమైన అంచనాలు సక్రమంగా పూర్తి చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద రెండు చోట్ల ఒక మెగావాట్ సోలార్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒక ప్రాజెక్టు పూర్తయిందని, రెండవ ప్రాజెక్టు పనులు ఈ నెలాఖరులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.మోడల్ సోలార్ విలేజ్ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో బోనకల్ మండలంలోని 22 గ్రామాలు ఉన్నాయని చెప్పారు. గృహ జ్యోతి పథకం లబ్ధిదారుల ఇళ్లలో 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఇంటి ద్వారా సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ప్రజలకు నెలకు 300 నుండి 400 రూపాయల వరకు ఆదాయం లభించడంతో పాటు ఉచిత విద్యుత్ ప్రయోజనం కూడా అందుతుందని వివరించారు.మోడల్ సోలార్ విలేజ్‌లలో వ్యక్తిగత గృహాలు, ప్రభుత్వ సంస్థలు కలిపి మొత్తం 9 వేల 418 నిర్మాణాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటును వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 27 గ్రామాల్లో మొత్తం 4,371 మంది రైతులకు సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. టీజీ రెడ్‌కో పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో టీజీఎనప◌ీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాసచారి, టెక్నికల్ డిఈ బాబురావు, డిఈలు రామారావు, నాగేశ్వర రావు, రమేష్, భద్రుపవర్, శ్రీనివాస రావు, రెడ్కో జి.ఎం. అజయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి మెడికల్ షాపులు బందుకు ప్రజలందరూ సహకరించాలి

- ఎర్రుపాలెం మండలం కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి

**మధిర ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా నేడు నిర్వహించనున్న కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ బంద్ కు ఎర్రుపాలెం మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి సుధాకర రెడ్డి ప్రధాన కార్యదర్శి పత్తిపాటి విజయ్ భాస్కర్ ,కోశాధికారి ఫణి కుమార్ మంగళవారం తెలిపారు.ఎర్రుపాలెం మండలం లోని అన్ని మెడికల్ షాపులను ఈ రోజు స్వచ్ఛందంగా బంద్ చేస్తున్నట్లు ఎర్రుపాలెం ఎస్ఐ తహసీల్దార్ ఎంపీడీఓ లకు వినతిపత్రం అందజేసినట్లు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని మెడికల్ షాపుల యజమానులు, మరియు మండలం లో ని ప్రజలు అందరూ





బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూఫార్మసీ రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా అక్రమ ఈ–ఫార్మసీల నియంత్రణ, మందులపై భారీ డిస్కౌంట్ల నియంత్రణ, జీఎస్ ఆర్ 220(ఈ) నిబంధనల అమలు వంటి అంశాలపై ప్రభు త్వం దృష్టి సారించాలని కోరారు. ఆన్ లైన్ ద్వారా అక్రమంగా మందు ల విక్రయాలు పెరగడంతో చిన్న, మధ్య తరహా మెడికల్ దుకాణాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోగుల భద్రత, నాణ్యమైన ఔషధాల సరఫరా, ఫార్మసీ రంగ పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు సహకరించి కెమిస్టుల ఆందోళనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురల పవన్, ల్యాబ బాజీ జామలాపురం కృష్ణ, గద్దల మురళి,తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ లో ఓ ఇంట్లో చోరీ

- 3 తులాల బంగారం..33 తులాల వెండి... రూ. 50000 నగదు చోరీ అపహరణ
- రంగంలోకి దిగిన క్లూస్ టీం

**బోనకల్, మే 19 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల కేంద్రంలో ఓ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితుడు మదార్ తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో నీటిపారుదుల శాఖ ఉద్యోగి మేకల మదార్ ఇంట్లో సోమవారం అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో సుమారు 6 లక్షల రూపాయలు విలువ చేసే బంగారం వెండి, నగదు చోరీకి గురైనట్లు బాధితుడు మేకల మదార్ తెలిపారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఈనెల 6వ తేదీన తన తమ్ముడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు మొత్తం తన తమ్ముడి దశదినకర్మకు వెళ్ళారు. గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి ఇంటి ముందు, ఇంటి ప్రక్కన వున్న తలుపుల తాళాలు పగుల గొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో గల మూడు బీరువాలను ఇనప రాడ్లతో పగలగొట్టారు. బీరువాలలో ఉన్న మూడు తులాల రెండు గ్రాముల బంగారం, 33 తులాల వెండి, 50 వేల రూపాయల నగదును దొంగలు అపహరించుకుపోయినట్లు బాధితుడు మదార్ తెలిపారు. సుమారు మొత్తం 6 లక్షల విలువచేసే బంగారపు వస్తువులు వెండి చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. అయితే మధ్యాహ్న సమయంలో స్థానికులు మదార్ ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటాన్ని గమనించి మదారికి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మదార్ వెంటనే నాయకన్ గూడెం నుంచి బోనకల్ వచ్చాడు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బంగారు వస్తువులు, వెండి, నగదు చోరీకి గురైనట్లు గుర్తించినట్లు బాధితుడు మదార్ తెలిపారు. బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న, ఖమ్మం క్లూస్ టీం సీఐ అశోక్ కుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన స్థలంలో క్లూస్ టీం సీఐ ఆధారాలను సేకరించారు. బాధితుడు మదార్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.



# నిర్మాణ దక్షతకు మారుపేరు పుచ్చలపల్లి

- ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి వేడుకలు
- నివాళులర్పించిన సిపిఎం నాయకులు
- వర్గ పోరాటం అంటేనే పుచ్చలపల్లి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు
- నిబద్ధత కమ్యూనిస్టు పుచ్చలపల్లి
- సిపిఎం సీనియర్ నాయకులు చింత లైరువు కోటేశ్వరరావు
- ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు పుచ్చలపల్లి
- సిపిఎం మండల కార్య దర్శి కిలారు సురేష్



**బోనకల్ , మే 19 (ప్రజా జ్యోతి):** వర్గ పోరాటాల సృష్టికర్త , నిర్మాణ దక్షతకు మారుపేరు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు , మండల కార్యదర్శి కిలారు సురేష్ అన్నారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి చింతలచెరువు కోటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య అనగానే గుర్తుకు వచ్చేది మొట్టమొదటగా వర్గ పోరాటం అన్నారు. ప్రతిష్టమైన విప్లవ పార్టీ నిర్మాణం పాలకవర్గాలు బూర్జువా పార్టీల ప్రభావాలకు అతీతంగా పనిచేయటం పని పట్ల నిబద్ధత కమ్యూనిస్టు క్రమశిక్షణకు ఆయనకు ఆయనే సాటి అన్నారు. మతోన్మాదం ప్రమాదం గురించి ఆయన చెప్పిన అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన మీద భగత్ సింగ్, ఇతర విప్లవకారుల ప్రభావం, గాంధీ ప్రభావం బలంగా ఉందని ఆయనే చెప్పారు అన్నారు. నిర్మాణ దక్షతకు మారుపేరు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. శ్రామికుల మధ్య, కులాల పేరుతో విభజన సృష్టించే ఆధునిక పెట్టుబడిదారీ వర్గం ఎత్తుగడల ప్రభావం వామపక్ష శ్రేణులను కూడా వదలటం లేదన్నారు. ఓటు పదవి కూడా సరుకుగా మారాయని సుందరయ్య అన్నారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితాంతం కష్టజీవుల, బడుగు, జీవుల హక్కుల కోసమే పోరాటం చేశారన్నారు. ఆయన దేశంలో కమ్యూనిస్టు గాంధీగా పేరు గడించారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. కులవ్యక్షతకు వల నిర్మూలనకు అనేక పోరాటాలు ఆయన నిర్వహించారన్నారు. సిపిఎం దక్షిణ భారత దేశ నిర్మాత అమరజీవి పుచలపల్లి సుందరయ్య అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సృష్టికర్త పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య పార్లమెంట్ కి సైకిల్ పై వెళ్లిన మహోన్నతమైన నాయకుడు అన్నారు. భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సుందరయ్య చెప్పిన ప్రతి అంశాన్ని నోట్ చేసుకునే వారన్నారు. దేశంలో నదులను అన్నిసంధానం చేయవలసిన అవసరం ఉందని మొట్టమొదటిగా నొక్కి చెప్పిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. నాగార్జునసాగర్ డ్యాం ను ప్రతిపాదించిన వ్యక్తి కూడా సుందరయ్య అన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలని నినదించిన మహోన్నతమైన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. సుందరయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ, బోయినపల్లి వీరబాబు, బంధం శ్రీనివాసరావు, షేక్ నన్నేసాహెబ్, మచ్చ గురవయ్య, పఠాన్ అబ్దుల్ ఖాన్, ఏసుపోగు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ డబ్లింగ్ లో పోయిన ఇళ్ల స్థలాలకు గజాల్లో పరిహారం చెల్లించాలి

- సర్పంచ్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న భూ నిర్వాసితులు
- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేకూరుస్తాం: సర్పంచ్ మేదరి ప్రతాప్



**కారేపల్లి,మే 19,ప్రజా జ్యోతి:** గతంలో ప్రకటించిన విదంగానే ఇళ్ల స్తలాలు కోల్పుతున్న వారందరికి గజాల చొప్పున నష్ట పరిహారం చెల్లిస్తేనే తమకు న్యాయం జరుగుతుందని సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు తెలిపారు.ఈ మేరకు మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి ప్రతాప్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సింగరేణి గ్రామంలో రెండవ వార్డు పరిదిలో రైల్వే లైన్ డబ్లింగ్ నిర్మాణం లో భాగంగా ఇళ్ల స్తలాలు కోల్పుతున్నామనీ,ఆ ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6300 ప్రకటించారన్నారు.ఈ యొక్క భూ సేకరణలో కొందరి ఇల్లు, మరికొందరి ఇల్లు మినహా ఆ ఇళ్లకు సంబందించిన స్తలాలు మాత్రమే సేకరించారనీ,గత 70 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు గానే ఉన్నాయనీ,వాటికి గజాల చొప్పున చెల్లిస్తేనే మాకు న్యాయం జరుగుతుందనీ తమకు న్యాయం జరిగేలా చూడాలని సర్పంచ్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బాధితులకు తగు న్యాయం చేకూరేలా చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో శాదిక్ అలీ, తుమ్మలపల్లి కోటేశ్వరరావు,పరిటాల రవి,పాషా తదితరులు ఉన్నారు.

# మండలంలో ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి

- ఎన్ఆర్ఈజీఎస్ పటిష్టం చేయాలని డిమాండ్

**కల్లూరు మే 19 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం లోని యజ్ఞ నారాయణపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి సిపిఐ (ఎం) సీనియర్ నేత పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు . అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణార్జున రావు మాట్లాడుతూ సుందరయ్య జీవితాంతం పేదలు, రైతులు, కార్మికుల పక్షాన నిలబడి పోరాడిన యోధుడని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన పోషించిన కీలక పాత్రను గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ వి బి జే రాంజీ బిల్లును తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు. దీనివల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొంటూ రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని ఏట 200 రోజుల ఉపాధిని కల్పించాలని కూలీని 600కు పెంచాలని డిమాండ్ చేశారు. చెన్నూరు గ్రామంలో మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లూరు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జున రావ్ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పని చేసే కూలీలకు అదే విధంగా కల్లూరు బస్ స్టేషన్ లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. పార్టీ మండల కమిటీ సభ్యులు వల్ల పోయిన రామనాథం, మనమంటి వెంకటి, సామినేని హనుమయ్య, తన్నీరు కృష్ణవేణి మందంపూడి చిన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువత కోసం ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన

- యువజన,క్రీడల అధికారి
- విజయవంతంగా నిర్వహణ






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజా పాలన – 99 రోజుల ప్రగతి ప్రణాళిక,యువజన క్రీడా వారోత్సవాలలో భాగంగా యువత కోసం నిర్వహించిన ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా పూర్తైనట్లు జిల్లా యువజన క్రీడల అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై అవగాహన పొందారు.కార్యక్రమంలో వివిధ రకాల నైపుణ్య శిక్షణ కోర్సులు,క్రీడా విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ యూనివర్సిటీ, నైపుణ్య విశ్వవిద్యాలయం స్కిల్ యూనివర్సిటీ భారత ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై నిపుణులు సమగ్రంగా వివరించారు.యువత తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు.కార్యక్రమాన్ని యూట్యూబ్ లైవ్ ద్వారా జిల్లా యువత ఆసక్తిగా వీక్షించారు.

# సింగరేణి భూముల వివాదంలో రైతులకు హైకోర్టు ఊరట

- భూముల నుంచి తొలగించవద్దని హైకోర్టు ఆదేశాలు.
- సర్పంచ్ గుమ్మడి సందీఫ్.



**కారేపల్లి, మే19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం లోని ఉసిరికాయలపల్లి గ్రామ రైతులకు తెలంగాణ హైకోర్టు కీలక ఊరటనిచ్చింది. తమ వ్యవసాయ భూములపై హక్కులు కలిగిన రైతులను చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా బలవంతంగా భూముల నుంచి తొలగించరాదని కోర్టు స్పష్టం చేసింది.రైతుల వాదన ప్రకారం, తమ పేర్లతో పట్టాదార్ పాస్‌బుక్లు, రికార్డ్ ఆఫ్ రైట్స్ (ROR) పత్రాలు ఉన్న భూములను సరైన భూ సేకరణ ప్రక్రియ లేకుండానే స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని టేకుల గూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ చొరవతో హైకోర్టు దృష్టికి రైతులు తీసుకెల్లారు.ఈ సందర్భంగా, "భూమి స్వాధీనం, పునరావాసం, పునరుద్ధరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం–2013" ప్రకారం భూ సేకరణ చేయకుండా రైతుల భూముల్లో జోక్యం చేసుకోవడం చట్ట విరుద్ధమని కోర్టులో వాదనలు వినిపించబడ్డాయి.మరోవైపు, సింగరేణి సంస్థ తమ భూములను రక్షించుకునేందుకు మాత్రమే ఫెన్సింగ్ పనులు చేపడుతున్నామని కోర్టుకు తెలిపింది.రెండు పక్షాల వాదనలు విన్న హైకోర్టు, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ అవసరమని పేర్కొంటూ ప్రతివాదులకు కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను 22 జూన్ 2026కు వాయిదా వేసింది.అంతవరకు, చట్ట ప్రకారం తప్ప రైతులను వారి భూముల నుంచి బలవంతంగా తొలగించరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఆదేశాలతో స్థానిక రైతులు, ప్రజా సంఘాలు సర్పంచ్ గుమ్మడి సందీప్ ను అభినందించారు.

## ఖమ్మం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ మండల కమిటీల అధ్యక్షుల ఎంపిక

- పరిశీలకులు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ పర్యటన
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడు తూ జిల్లాలో సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలలో మండల కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు ఎంపిక నిమి త్తం 21-05-2026 గురువారం ఉదయం 11.00 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి తో జిల్లా లోని మండల అధ్యక్షుల ఎంపిక పరిశీలకులు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్ భేటీ అవుతారు,అనంతరం వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో ది 21-05-2025 గురువారం సాయంత్రం 03.00 గంటలకు భేటీ అవుతారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## ప్రజల పాలిట శాపంగా మారిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు




**బోనకల్, మే 19 (ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల పాలిట శాపంగా మారాయని,పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకు భారాన్ని మరింత భారం గా మార్చిన కేంద్ర ప్రభుత్వ తీరును సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఖండించారు. మండల పరిధిలోనీ కలకోటలో వైరా – మధిర ప్రధాన రహదారి పై సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ...బంగారం కొనుగోలు ఆపాలని, ఖర్చులు తగ్గించాలని,వాహనాలను అతిగా వాడొద్దని చెప్పిన ప్రధానమంత్రి పెట్రోల్, డీజిల్ ధరలను మాత్రం పెంచడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాల ధరలతో సతమతమవుతుంటే ఈ పెంపు ఏందని ఆయన మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.వెయ్యి వరకు పెంచి సామాన్యులకు మే డే కానుకిచ్చిన మోదీ ప్రభుత్వం, కొత్త సీఎంలు పాలనాపగ్గాలు చేపట్టక ముందే పెట్రో భారాన్ని మోపడం పై ఆయన అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్ణయాలు సామాన్యుల పాలిట శాపంగా మారాయన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంతో మూలిగే నక్కపై తాటికాయ పడినట్టు సామాన్యులను ఇంధన ధరలు మరింత కుంగదీయనున్నాయన్నారు. పెట్రోల్ రూ. 3.39 పైసలు పెంచటంతో జిల్లాలో లీటర్ పెట్రోల్ ధర రూ.110లకు చేరగా.. డీజిల్ ధర లీటర్‌కు రూ.3.27 పైసలు పెరగడంతో దాని ధర 103కు చేరిందన్నారు. మరో రెండు మూడు వారాల్లో మరో రూ 10లు పెంచనున్నట్లు ఇప్పటికే సమాచారం ఉందని అన్నారు.

## ఆదిలక్ష్మి మృతికి కూసంపూడి నివాళి



**సత్తుపల్లి మే19(ప్రజా జ్యోతి)** పట్టణంలోని గాంధీనగర్ 14వ వార్డుకు చెందిన వేముల ఆదిలక్ష్మి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందినారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వార్డ్ కౌన్సిలర్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. నివాళులు తెలిపిన వారిలో అద్దంకి అనిల్,వెనిగళ్ళ మాధవి,గోపి బి.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు.

# రైతుల దాహార్తి తీర్చిన.. డాక్టర్ కాపా మురళీకృష్ణ దంపతులు

- రైతుల పొలాల్లో మంచినీటి బోరేయించిన వైరా లైన్స్ క్లబ్



**వైరా మే 19 ప్రజా జ్యోతి**

వైరా మండల పరిధిలోని పుణ్యపురం గ్రామంలో ముద్దనూరు వెళ్లే దారిలో నిత్యం రైతులు వ్యవసాయకూలీలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు పశువుల సైతం ఎండ తీవ్రతకి నీటి కోసం అల్లాడుతున్నాయి. త్రాగునీటి అవసరాలను గుర్తించిన వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురళీకృష్ణ లైన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ బోర్ ద్వారా పొలాలలో పనిచేసే రైతులకు శ్రామికులకు, పశువులకు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులోకి వచ్చింది. పొలాలలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతన్నల కష్టాలను గుర్తించిన గ్రామ సర్పంచ్ యంగల మరియమ్మ డాక్టర్ కాపా చంద్రకళ, మురళీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే వారు స్పందించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కొత్త బోరును వేయించారు. ప్రస్తుత ఎండల దృష్ట్యా ఈ బోరు ఎంతోమందికి దాహార్తిని తీరుస్తుందని, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమాజ శ్రేయస్సు కోసం లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గ్రామ ప్రజ లు కొనియాడారు. బోరు వేపించే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యంగల మరియమ్మ, గ్రామ కార్యదర్శి గ్రామ పెద్దలు గ్రామ రైతులు, పలువురు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



**బోనకల్, మే 19(ప్రజా జ్యోతి):** పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని రావినూతల గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం 1,2 శాఖ కార్యదర్శిలు మంద వీరభద్రం, డాక్టర్ గోపి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, రావినూతల ఉపసర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గండు సైదులు , రైతు సంఘం గ్రామ అధ్యక్షులు ఎస్కే నన్నే సాహెబ్, సిపిఎం సీనియర్ ఎరగానీ నాగరాజు, రైతు సంఘం మండల నాయకులు జోనబోయిన గురవయ్య , గ్రామపంచాయతీ వార్డు నెంబర్లు గార్లపాటి కిషోర్ ,ఎస్.కె అఫ్జల్ , సిపిఎం నాయకులు లావూరి వెంకటేశ్వర్లు, వట్టికొండ రమేష్,కె వి ఎస్ జిల్లా నాయకులు ఏసుపోగు బాబు తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**నేలకొండపల్లి, మే 19 ప్రజా జ్యోతి:** ఉద్యమకారులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకులు మాదా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలం కొత్త కొత్త గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం తెలంగాణ ఉద్యమకారుల కొరకు కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యమకారుల కమిటీ చైర్మన్ కే కేశవ లకు ఎమ్మెల్సీలు కోదండరాం , అద్దంకి దయాకర్ లకు రుణపడి ఉంటామని అన్నారు. ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా న్యాయం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యమంలో అనేక త్యాగాలతో ఉద్యమం జరిగిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదన్నారు. ఉద్యమకారులను గుర్తించి 250 గజాల స్థలం, 25 వేల రూపాయలు పెన్షన్, హెల్త్ కార్డు బస్ పాసు ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను కోరారు. ఆరోజు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి ఈ అవకాశం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సానుకూలంగా ఉద్యమకారుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు మందటి వెంకటేశ్వరరావు, తీగ రాములు గూగు లోతు ఆంజనేయులు సురగాని యాకయ్య మేకల వెంకటేశ్వర్లు కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధీ దూరం చేసే ఎత్తుగడలపై పోరాడుదాం: వ్యకాస

- నేడు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.



**కారేపల్లి, మే 19, ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలకు ఉపాధి దూరం చెసే ఎత్తుగడలు వేస్తుందని దానిపై ఐక్యంగా పోరాడుదామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దాసరి మల్లయ్య, బానోత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధీ హామీ పనులను వ్యకాస బృందం పరిశీలించి,కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలపై వివక్షత చూపుతుందన్నారు, ఉపాధీ హామీ కి నిధులు కేటాయింపులో కోత, ఉపాధీ కి 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని, మిగతా 40 శాతం రాష్ట్రం ఇవ్వాలని షరతు పెట్టటం ఉపాదీ హక్కును లాక్కోవటమేన్నారు. పని ప్రదేశంలో రెండు సార్లు పోటో పద్దతి రద్దు చేయాలని, ప్రతి ఒక్కరికి 200రోజుల పని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్స్, పనిముట్లు అందించటంతో పాటు వేసవీ అలవెన్స్ చెల్లించాలన్నారు. ఉపాధీ హామీ సమస్యల పరిష్కారానికి ఈనెల 20వ తేదిబుధవారం న ఖమ్మం కలెక్టర్‌ట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తేజావత్ చందర్, రమేష్, వెంకన్న, సరోజా తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు కుటుంబానికి అండగా మధుబాబు

**సత్తుపల్లి మే19(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ లో గల జలగం నగర్ 1 లో నివాసం ఉంటున్న ఓర్సు ఆంజనేయులు వారి కుమారుడు సతీష్ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందినాడు. ఆయన మరణ వార్త తెలుసుకున్న గంగారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) మధుబాబు యూత్ సభ్యుల ద్వారా వారి కుటుంబానికి చేయూతగా బియ్యం పంపిణీ చేశారు. బాధలో ఉన్న కుటుంబానికి ఎంతో, కొంత చేయూతగా ఈ ఆర్థిక సహాయం చేయడం నా కర్తవ్యం అని మధుబాబు తెలిపారు.

